:: "సుందరకాండ పఠనం" – శ్రీ అన్నమాచార్య సంకీర్తన :: (11.01.2021)

**01.** పల్లవి : నారాయణ నీ నామమె గతి ఇక ।
కోరికలు మాకు కొనసాగుటకు ॥ ॥ నారాయణ ॥

**02.** చరణం : పైపై ఉందటి భవ జలధి ।
దాపు వెనుక చింతా జలధి ।
చాపలము నడుమ సంసార జలధి ।
తేప యేది ఇవి తెగనీదుటకు ॥ ॥ నారాయణ ॥

**03.** చరణం : పండెను ఎడమ పాపపురాశి ।
అండను కుడిని పుణ్యపు రాశి ।
కొండను నడుమ త్రిగుణ రాశి - ఇవి ।
నిండ కుడుచుటకు నిలుకడ యేది ॥ ॥ నారాయణ ॥

**04.** చరణం : కింది లోకములు కీడు నరకములు ।
అందెటి స్వర్గాలవె మీద ।
చెంది అంతరాత్మ శ్రీ వేంకటేశ నీ- ।
యందే పరమపద మవల మరేది ॥ ॥ నారాయణ ॥

\- - -